
జై శ్రీమన్నారాయణ!
శ్రీ రామానుజ సహస్రాబ్ది సమారోహం

జై శ్రీమన్నారాయణ!

శ్రీమతే నారాయణాయ నమః　　శ్రీమతే రామానుజాయ నమః

# శ్రీరామానుజ సహస్రాబ్దీ సమారోహం

**1035 కుండ శ్రీలక్ష్మీనారాయణ మహాక్రతువు**

**108 దివ్యదేశ ప్రతిష్ఠ, కుంభాభిషేకము,**

**స్వర్ణమయ శ్రీరామానుజ ప్రతిష్ఠ,**

**సమున్నత స్ఫూర్తి ప్రదాత సమతామూర్తి లోకార్పణ.**

## 2-2-2022 నుండి 14-2-2022

**శ్రీరామనగరం, శంషాబాద్, హైదరాబాద్, భారత్ - 509325**

## భగవద్బంధువులందరికీ హార్దిక స్వాగతం

*“అందరి దుఃఖాలు దూరం చేయడానికి నేనొక్కడినీ నరకంపాలైనా ఆనందంగ అంగీకరిస్తా”*

*“మాధవుని ముందు మనుష్యులందరూ సమానులే”*

*“ఆతని నామాన్ని పలికే అధికారం అన్ని కులాలకీ ఉంది”*

*“ఆతని ఆలయం ప్రవేశించే అర్హత కులాలకు అతీతంగ అందరిదీ”*

– రామానుజాచార్యులు

Sri Ramanuja Sahasrabdi
1017 - 1137 AD
1000
Srimathe Ramanujaya Namaha

★ జనావాసానికి దూరంగా చీకటి బ్రతుకుల్లో మ్రగ్గుతున్న దళితులనీ, దీనులనీ
మంత్రోపదేశంతో తరింపచేసి, వేదసారార్థ జ్ఞానంతో అందరినీ వైష్ణవులుగ తీర్చిదిద్దిన
సమసమాజ నిర్మాత 'శ్రీరామానుజాచార్య స్వామి'

★ ప్రపంచ చరిత్రలోనే పండితులకీ, పామరులకీ, ప్రశాసకులకీ, పాలకులకీ మధ్య సుందర సేతువును నిర్మించి
విశ్వ కుటుంబ భావనకు ఊపిరులూదిన 'సంఘసంస్కర్త' శ్రీరామానుజాచార్యస్వామి

★ వైదిక వాఙ్మయాన్ని శ్రద్ధాళువులైన సామాన్యులదాక చేర్చిన ఆధ్యాత్మిక విప్లవ స్ఫూర్తి దాత శ్రీరామానుజులు

★ మాయావాదాన్ని అణచి, భక్తి సామ్రాజ్యంలో వీరవిహారంచేసే వివిధ సంప్రదాయ శాఖలకు
శాస్త్రీయమైన ఆదిమూలము 'శ్రీరామానుజాచార్యస్వామి'

శ్రీరామానుజాచార్యస్వామివారి వైష్ణవ ప్రేమతత్త్వంలో మునిగి తేలిన మహనీయులే గాయక సార్వభౌములుగ ప్రసిద్ధి చెందిన
కృష్ణమయ్య, కబీరు, మీరాబాయి, అన్నమయ్య, రామదాసు, త్యాగరాజు ప్రభృతులంతా.

ఆలయాలను పాలనా కేంద్రాలుగ రాజ్యాలు కలిగి ఉండే ఆ రోజులలోనే, ఏకవర్గపాలనను ప్రక్కనపెట్టి, 50 శాతం
పాలనాధికారాలను సమాజంలోని అన్నివర్గాలకు అనుగ్రహించిన 'సమతామూర్తి' శ్రీరామానుజాచార్యస్వామి.

AD 1017, శ్రీపెరుంబూదూరులో అవతరించారు. భారత భూభాగాన్నంతటిని పలుమారులు పర్యటించి పావనం చేసారు.
అనుభవ పూర్ణమైన ప్రజ్ఞాపాటవాలతో ప్రతివ్యక్తినీ పరిశీలించారు. సర్వజన హితానికై సర్వజన సుఖానికై
సర్వవేదసారమైన సూక్ష్మార్థాలను 9 గ్రంథాలుగ రచించారు. మంచి హృదయంతో గురువులను, పాలకులను,
ప్రభువులను, పండితులనూ, పామరులను మెప్పించి భక్తి బాటపై ఏకోన్ముఖంగ నడిపించారు.

ప్రపంచంలో పేరుగాంచిన, ఆధునికులు మాట్లాడే 'సమతా సిద్ధాన్తాలన్నీ' శ్రీరామానుజులనే మహానది
నుండి పారిన పిల్లకాలువలంటే ఆశ్చర్యమేస్తుంది కదూ! కానీ ఇది చరిత్ర చెప్పే వాస్తవం.

ఆ మహనీయులు అవతరించి వేయేండ్లైంది. ఆ మహనీయుడి ప్రేమనిండిన పలుకులను
పలువురు వాడుకుంటూన్నా, ఆ రామానుజులపేరును మాత్రం మరుగున
పరిచారు. సమాజం తిరిగి పతనావస్థకు చేరింది.

★ కులాలు, మతాలు, జాతులు, వర్గాలు, ఆస్తులూ, అంతస్తులూ, పార్టీలపేరుతో మనుష్యులమధ్య ఉక్కు గోడలు లేస్తున్నాయి. 'సమతావాదం' మాటలకే పరిమితమైపోయింది.

ఆనాటి రామానుజులఅవసరం ఈనాటి సమాజానికి మళ్ళీ ఏర్పడింది. వారి శ్రీమూర్తి, శ్రీసూక్తి ఈ మానవ జాతికి స్ఫూర్తినిస్తాయి. వారి వేయేండ్ల పండుగ కంటే ఈ స్ఫూర్తిని పొందే ఉత్తమమైన సమయం మరేమున్నది కనుక?

★ అందుకే ఏర్పడింది 'సమతామూర్తి స్ఫూర్తి కేంద్రం'...

## ఇందులో...

★ ఆకాశమే హద్దైన ఆచార్యులదివ్యరూపాన్ని **'216 అడుగుల పంచలోహమూర్తి'**గ దర్శించవచ్చు.

★ ఆచార్యచంద్రునికో నూలుపోగన్నట్టు వారిని సువర్ణమూర్తిగ నిత్యమూ ఆరాధించవచ్చు.

★ ప్రతి సాయంకాలమూ కమలంలోంచి ఆవిర్భవించి కృపను నలుదిశెలా కురిపిస్తూండే శ్రీరామానుజులవారిని నృత్యం చేసే ప్రేమజలాలతో అభిషేకించవచ్చు.

★ ఆధునిక సాంకేతిక విజ్ఞానం సహాయంతో శ్రీరామానుజులచరిత్రలోంచి కొన్ని స్ఫూర్తిదాయక సన్నివేశాలను ఆయా సమయాలలో సందర్శించవచ్చు.

★ ఇలాంటివి మరెన్నో....మరెన్నో... ఈ మహోత్సవాలలో సందర్శించబోతున్నాము.

✳ ✳ ✳ ✳ ✳ ✳ ✳ ✳ ✳ ✳

ఈ సమారోహంలో శ్రీలక్ష్మీనారాయణ మహాక్రతువు 1035 హోమకుండాలతో జరుగుతుంది, దీనిని సుమారు **5000** మంది ఋత్విక్కులు నడిపిస్తారు. వారిలో నాలుగు వేదాలకు చెందిన 7 శాఖలపారాయణ, హవనము, **10** కోట్లు అష్టాక్షరీ మహామంత్ర జపమునకు అంగముగ కోటిసార్లు మంత్ర హవనము, వివిధ పురాణ, ఇతిహాస, ఆగమ గ్రంథములపారాయణము జరుగుతాయి.

దీనితోపాటు ఆయా దివ్యదేశాలనుండి తెచ్చిన శ్రీసాలగ్రామమూర్తి, దివ్యమృత్తికా ఆయా సన్నిధులలో చేర్చి 108 దివ్యదేశాలప్రాణప్రతిష్ఠ జరుగుతుంది.

✳ ✳ ✳ ✳ ✳ ✳ ✳ ✳ ✳ ✳

వీనిని సేవించడానికి భక్తితో విచ్చేసే భగవద్బంధువులందరికీ నిరంతరమూ తదీయారాధనాది సౌకర్యాలు ఏర్పాటవుతున్నాయి. ప్రతిరోజూ కనీసం లక్షమందికిపైగా ఈ తదీయారాధన గోష్ఠిలో ప్రసాద స్వీకరణ చేస్తారు.

ఇదొక అద్భుతమైన, అపూర్వమైన సన్నివేశము. ఇందులో పాల్గొనగలగడం ఓ అదృష్టం. సేవలందించడం మరింత అద్భుతం. ధనాదిరూపంగ ప్రోత్సహిస్తూ పాల్గొనగలగడం సకలపుణ్యప్రదము... మనందరికోసం ఈ ఉత్సవం.

ఇప్పటినుండే సిద్ధపడండి! మన బంధుమిత్రులతో కలిసి పాల్గొందాం!

తరిద్దాం!! తరింపచేద్దాం!!!

ఈ క్రతువు, ప్రతిష్ఠలను జరపడానికి ధనరూపంగ కూడ సమర్పించి
తరించాలనుకొనేవారి సౌకర్యార్థం కొన్ని వివరాలను పొందుపరుస్తున్నాము.
వీటిలో ఎవరు వేటినైనా సేవగ స్వీకరించవచ్చు, సమర్పించవచ్చు.

# కైంకర్యములకై పట్టిక

1. అష్టోత్తర శతనామ పూజలో పాల్గొనడానికి .................................................. 1,100/-
2. గోపూజలో పాల్గొనడానికి .......................................................................... 1,500/-
3. యాజమాన్య సంకల్పాలలో పాల్గొనడానికి ............................................................ 2,100/-
4. ఒక ఋత్విక్ యొక్క వస్త్రాదులు సమర్పించడానికి ........................................................ 5,000/-
5. దేశీగోవు పెరుగు చిలికిన వెన్న కాచిన నేయి మాత్రమే హెూమానికి వాడతారు. మనమే సేకరించే ఆ వైదికమైన నేతినే తీసుకొని అర్పించవచ్చు. కిలో ఒక్కొక్కటీ (ఎవరు ఎన్ని కిలోలకైనా హెూమానికి సమర్పించవచ్చు) .................................................................................................. 2,000/-
6. తదీయారాధన (వందమందికి సుమారు) (ఎందరికైనా సమర్పించవచ్చు) ........................ 10,000/-
7. ఒక్కొక్క కుండంవద్ద యజమానులుగ భాగస్వామ్యం వహించడానికి, రోజుకి ........................ 60,000/-
8. పూర్తి 12 దినాలు ఉండగలిగే యజమానులకు ................................................ 6,00,000/-
9. ఒక్కొక్క ఇష్టివద్ద యాజమాన్యానికై ....................................................... 1,00,000/-
10. 10 దినాలలో జరిగే అన్ని ఇష్టులలో పాల్గొనాలనుకునేవారికి ........................ 8,00,000/-

---

A/c Name : Sri Ramanuja Sahasrabdi Samaroham
Branch : Shamshabad
Bank : Axis Bank (Savings Bank)
A/c No. : 9210 1001 8558 776
IFSC Code : UTIB0000867


SCAN AND PAY

**ముఖ్య గమనిక: :**
QR కోడ్ ద్వారా మీరు ధనము చెల్లించిన వెంటనే, మీ ఫోన్ నెం., పేరు, చిరునామా, ఎంత పంపినది, దేనికొఱకు, మీ పాన్ నెంబరు, మొదలగు వివరములు
sriramanujasahasrabdi2017@gmail.com
ఈ మేయిల్‌కు గారి 7330754646నకు వాట్సాప్ ద్వారా గాని, తప్పకుండా పంపవలెను.

............. Pay using 90+ Apps including ...........

AXIS PAY, ICICI Bank, G Pay, PAYZAPP, PhonePe, SAMSUNG pay, freecharge, HDFC BANK

and more...



త్వరలో మరిన్ని వివరాలతో ఆచార్యసేవలో-

+91 790 142 2022
E-mail :- srs.samaroham@chinnajeeyar.org
Website :- statueofequality.org
chinnajeeyar.org

**సమతామూర్తి స్ఫూర్తికేంద్రము,**
శ్రీరామానుజ సహస్రాబ్దీ సమారోహము
జీవా ప్రాంగణము, శ్రీరామనగరం,
శంషాబాద్, హైదరాబాద్ - 509325